మాట్లాడుతున్న తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్

పవర్ లూమ్స్ పరిశ్రమలకు పనులు కల్పించాలి

- తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్

గంగాధర, జూన్ 16: జియోట్యాగ్ విధానంతో సంబంధం లేకుండా పవర్ లూమ్స్ పరిశ్రమల్లో పని చేసే చేనేత, పవర్‌లూమ్స్ కార్మికులకు ప్రభుత్వం చేతినిండా పని కల్పించాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చిందం సునిత డిమాండ్ చేశారు. ఆదివారం చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అధ్యక్షతన గర్శకుర్తిలో వస్త్రోత్పత్తి వ్యాపారులు, కార్మిక, పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నేతన్న వెతలపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎనిమిది మాసాలుగా పవర్ లూమ్స్‌పై వస్త్రోత్పత్తులు నిలిచిపోయి పవర్ లూమ్స్ యజమానులు, ఆసాములు, కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు లేక అవస్థ పడుతున్న పవర్ లూమ్స్ కార్మికులు, పరిశ్రమలకు ప్రభుత్వం పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జియో ట్యాగ్ విధానాన్ని రద్దు చేసి, ప్రతి పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం వస్త్రోత్పత్తులు అందించి పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమ, పవర్ లూమ్స్‌పై విజిలెన్స్ దాడులు జరుగకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పనులు లేక అవస్థ పడుతున్న నేత కార్మికులకు పనులు కల్పించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర, జిల్లాల నాయకులు సదానందం, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మైసయ్య, ఆశన్న, శ్రీనివాస్, చిరంజీవి, భాస్కర్, నారాయణ, లక్ష్మీనారాయణ, సురేశ్, నాగన్న, కోటేశ్వరరావు, శారద, రమాదేవి, పద్మ, నీరజ, చిందం రాజమౌళి, విఠోభ, మాజీ సర్పంచ్ మహేశుని ఈశ్వరయ్య, చేనేత కార్మికులు, యజమానులు, ఆసాములు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం నూతన కమిటీలు

పట్టణ పద్మశాలీ సంఘం 59, 60 డివిజన్ నూతన కమిటీ బాధ్యులు

విద్యానగర్, జూన్ 16: కరీంనగర్ పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు ఆధ్వర్యంలో 59, 60వ డివిజన్ల కమిటీలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 59వ డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా గౌడ పరంధాములు, ప్రధాన కార్యదర్శిగా గాజర్ల రఘు, కోశాధికారిగా మామిడి దామోదర్, ఉపాధ్యక్షులుగా గుండ్లపెల్లి అంజయ్య, మంచికట్ల బుచ్చయ్య, ఎలగొండ లక్ష్మీపతి, కార్యనిర్వహణ కార్యదర్శిగా గడ్డం రమేశ్, ప్రచార కార్యదర్శిగా పచ్చునూరి ప్రవీణ్ ఎన్నికయ్యారు. 60వ డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా గాజర్ల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడిగా గుంటుక రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా గాలి నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎలగొండ నారాయణ, అనుమల్ల అశోక్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికైనవారందరికీ పట్టణ పద్మశాలీ సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు తేల్ల చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి కస్తూరి వాసుదేవ, నల్ల శ్రీధర్, వెనగంటి సందీప్, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రన్నరప్‌గా కేశవపట్నం ఆదర్శ యూత్-చోటు 11 జట్టు

విజయ సంకేతం చూపుతున్న జట్టు సభ్యులు

శంకరపట్నం, జూన్ 16: మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో ఫాదర్స్ డే సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీలో కేశవపట్నం గ్రామానికి చెందిన ఆదర్శ యూత్-చోటు 11 జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఇటీవల కేశవపట్నం గ్రామానికి చెందిన చోటు నందన్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా నందన్ తండ్రి గాజుల శ్రీనివాస్ క్రీడాకారులకు ట్రోఫీలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేశవపట్నం ఎంపీటీసీ అనిల్, సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్, సంపత్, శ్రీధర్, మధూకర్, ప్రశాంత్, కిట్టు, శివ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

డాక్యుమెంట్ పోయినది

★నాయొక్క భూమికి సంబంధించిన డాక్యుమెంట్ (సేల్ డీడ్) నెం॥ 4307/97, మంకమ్మతోట, నుండి కోర్టు చౌరస్తా వెళ్ళే దారిలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికినచో ఈక్రింది నెంబర్‌కు తెలుపగలరు. వి.నిజాత సెల్: 9618624624
NTK-319927

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బక్రీద్ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- నగర మేయర్ సునీల్ రావు
- రేకుర్తి సాలేహనగర్ ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన

రేకుర్తి సాలేహనగర్ ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ వై సునీల్‌రావు

కార్పొరేషన్, జూన్ 16: ముస్లింలు ఘనంగా జరుపుకొనే బక్రీద్‌కు నగరంలోని అన్ని ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఆదివారం రేకుర్తి సాలేహనగర్ ఈద్గాను ఆయన సందర్శించారు. స్థానిక కార్పొరేటర్ సుధగోని మాధవీకృష్ణగౌడ్, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి నగరపాలక సంస్థ తరపున చేసిన బక్రీద్ పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర వ్యాప్తంగా ఉన్న సాలేహనగర్ ఈద్గాతో పాటు రేకుర్తి, చింతకుంట, మానేరు డ్యాం, నగరంలోని పురాతన ఈద్గాల వద్ద రూ.23 లక్షలతో ఏర్పాట్లు చేశామన్నారు. ఈద్గాల ఆవరణను పరిశుభ్రం చేయించడంతో పాటు చలువ పందిళ్లు, గ్రీన్ కార్పెట్లు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా ముస్లింలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకొనేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ బాధ్యతగా అన్ని మతాలను గౌరవిస్తూ వారి వారి పండుగలకు నిధులు కేటాయించి ఏర్పాట్లు చేస్తున్నదని పేర్కొన్నారు. తమ పాలకవర్గం వచ్చిన తర్వాత అన్నిమతాల వారు తమ పండుగలు ఘనంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, షకీరా అంజూమ్ బర్కత్ అలీ, గౌసియా బేగం అబ్బాస్ సమీ, షరీఫొద్దీన్, అఖిల్ ఫిరోజ్, ఎంఐఎం నేత సయ్యద్ హమీద్ హుస్సేన్, అజార్, అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

హుజూరాబాద్ రూరల్, జూన్ 16: పట్టణంలో బక్రీద్ పండుగ సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికా శ్రీనివాస్ పరిశీలించారు. ముందస్తుగా ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్ ఉస్మానూరిన్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, ముస్లింలు ఎండీ షఫీ, ఇర్ఫాన్, హర్షత్, అమాన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ రూరల్: బక్రీద్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ గందె రాధిక

ఉత్తమ సాహిత్యంతోనే సమాజ వికాసం

- కథా రచయిత పెద్దింటి
- 'మరణం వరమైన వేళ' కథల సంకలనం ఆవిష్కరణ



ప్రశంసా పత్రాలు అందుకున్న రచయితలతో నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, జూన్ 16: మన గురించి ఆలోచిస్తే స్వార్థమని, జనం కోసం ఆలోచిస్తే సాహిత్యమని, ఉత్తమ సాహిత్యంతోనే సమాజ వికాసం సాధ్యమని ప్రముఖ రచయిత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత పెద్దింటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రైమ్ కథల పోటీల ద్వారా సేకరించిన కథలతో రూపొందించిన 'మరణం వరమైన వేళ' కథల సంకలనం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక భగవతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దింటి, పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి ఎలా బతకాలో సాహిత్యం నేర్పుతుందని, సాహిత్యం లేని సమాజాన్ని ఊహించలేమని పేర్కొన్నారు. ఉత్తమ సమాజాన్ని నిర్మించేది సాహిత్యమేనన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కవి, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ, మన చుట్టూ ఉన్న నేరమయ ప్రపంచం నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో, జరుగుతున్న నేరాలను ఛేదించాలంటే నుంచి సమాజాన్ని ఎలా కాపాడాలో క్రైమ్ కథల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన శతాధిక గ్రంథకర్త, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కార గ్రహీత చంద్రయ్య మాట్లాడుతూ, కథల రచనలో తీసుకోవాల్సిన మెళకువలు, కథా శిల్పం, నడక తదితర విషయాలను వివరించారు. కార్యక్రమంలో రచయితలు గాజోజు నాగభూషణం, కాసు మహేందర్ రాజు, స్తంభంకాడి గంగాధర్, పీవీవీ సత్యనారాయణ, ఎన్‌వీ శ్రీధర శర్మ, ఎంవీ చంద్రశేఖర్ రావు, పారుపల్లి అజయ్ కుమార్‌ను శాలువాలతో సన్మానించి, నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గంప ఉమాపతి, యోగ ఆచార్య సంపత్ కుమార్, కొత్త అనిల్ కుమార్, బొమ్మకంటి కిషన్, ఇటిక్యాల రాము, విలాసాగరం రవీందర్, ప్రేమ్ సాగర్, ఎర్రోజు వెంకటేశ్వర్లు, గుండు రమణయ్య, తడిగొప్పుల కుమారస్వామి, దామర కుంట శంకరయ్య, మఠం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తెలంగాణచౌక్, జూన్ 16: పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో చేసిన రూ.వంద కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పూర్తి చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అన్ని శాఖల్లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిల్లుల విడుదల కోసం త్వరలోనే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిని కలువనున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు అజయ్‌కుమార్, శ్రీనివాస్, రామచంద్రం, రాకేశ్, ఆనందరావు పాల్గొన్నారు.

ఉపా కేసు విచారణ ఉపసంహరించుకోవాలి

తెలంగాణచౌక్, జూన్ 16: సామాజిక సేవకురాలు, ప్రముఖ రచయిత్రి అరుంధతీరాయ్‌ని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా) కింద విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా ఇచ్చిన అనుమతిని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవనంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే మేధావి వర్గాలను అణచివేయాలనే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఉపా చట్టాన్ని అమలు చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను మేధావులు, ప్రజాసంఘాలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యం, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, నరేశ్, సంపత్ పాల్గొన్నారు.

'ఉపాధి కూలీ గాయపడ్డా పట్టించుకోరా?'

శంకరపట్నం, జూన్ 16: పని ప్రదేశంలో ఉపాధి కూలీ గాయపడ్డా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు పేర్కొన్నారు. కొత్తగట్టు గ్రామంలో ఇటీవల ఈజీఎస్ ఉపాధి హామీ పని ప్రదేశంలో గాయపడ్డ అంబాల లక్ష్మి అనే మహిళా కూలీని ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. లక్ష్మి పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు జారి పడగా తుంటి విరిగిందని తెలిపారు. ఆమెకు గ్రామీణ ఉపాధి చట్టం ప్రకారం కూలీకి వైద్య, ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పూర్తిగా కోలుకునే వరకు మస్టర్లు వేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు అంబాల సుశీల, కనకమ్మ, భాగ్య, ఎల్లమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

మల్లన్న బోనాలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వల్భాపూర్‌లో మల్లన్న బోనాల జాతరలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

వీణవంక, జూన్ 16: మండలంలోని వల్భాపూర్ గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన మల్లన్న బోనాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని మల్లన్న బోనాలు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గంగాధర, జూన్ 16: మండలంలోని మధురానగర్‌లో ఏర్పాటు చేసిన చక్రిక న్యూట్రిషన్ వెల్‌నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు వెల్‌నెస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని ర్యాలపల్లిలో పెద్దమ్మ, పోచమ్మ, హిమ్మత్‌నగర్‌లో పెద్దమ్మ బోనాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్‌రావు, వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు సత్తు కనకయ్య, గుజ్జుల బాపురెడ్డి, కోల ప్రభాకర్, రుద్ర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జూన్ 16: నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవనంలో ఈ నెల 30 తేదీన నిర్వహిస్తున్న జిల్లా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పున్న రవికుమార్ కోరారు. నగరంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వివిధ సెక్యూరిటీ ఏజెన్సీల వద్ద పని చేస్తున్న సెక్యూరిటీ కార్మికుల సమస్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశాన్ని సెక్యూరిటీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రభాకర్, మల్లేశం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: ఆత్మీయ సమ్మేళనంలో లయోలా స్కూల్ 1998-99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

చిగురుమామిడి: ముదిమాణిక్యం జడ్పీహెచ్ఎస్‌లో కలుసుకున్న 2012-13 బ్యాచ్ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కొత్తపల్లి, జూన్ 16 : ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాల వరకు వారంతా ఒకేచోట చదువులమ్మ చెట్టు నీడలో కలిసి చదువుకున్నారు. పదో తరగతి పూర్తి కాగానే వారి వారి అభిరుచులకనుగుణంగా కోర్సులు ఎంచుకుని, ఉన్నత చదువులు చదివారు. వివిధ వృత్తులు, ఇతర రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకుని, తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. పట్టణంలోని లయోల ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అలాగే, తమతో కలిసి చదువుకుని వివిధ కారణాలతో మరణించిన స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సాయమందించారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామంటూ అభయమిచ్చారు. దేశసేవలో తనవంతు బాధ్యత నెరవేర్చిన తమ బ్యాచ్‌కు చెందిన బండ అమరేందర్‌రెడ్డిని కూడా సన్మానించారు. ఇక నుంచి ప్రతి ఏటా కలిసి తమ బాల్య స్మృతులను నెమరేసుకునేందుకు ఒక రోజు కేటాయించుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోసఫ్, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, ప్రసాద్, సాల్మన్‌రాజుతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, జూన్ 16: మండలంలోని ముదిమాణిక్యం జడ్పీహెచ్ఎస్ 2012-2013 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హెచ్ఎం విజయలక్ష్మితోపాటు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

చిగురుమామిడిలో మంత్రి ప్రజాదర్బార్

ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలను వింటున్న మంత్రి పొన్నం

చిగురుమామిడి, జూన్ 16: మండల కేంద్రంలోని డార్విన్ స్కూల్‌లో ఆదివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విని, సంబంధిత శాఖ అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కరించారు. ప్రజలతో పలు అంశాలపై ఇష్టాగోష్ఠిగా చర్చించారు. గ్రామాల వారీగా చేయాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల నాయకులను, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మంత్రిగా మరింత బాధ్యతతో హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు చిట్టిమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలి

శంకరపట్నం, జూన్ 16: హుజూరాబాద్‌లో జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాదులు బానాల శ్యాంసుందర్, నరహరి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. హుజూరాబాద్‌లో రెండు క్రిమినల్ కోర్టులు, ఒక సివిల్ కోర్టు, ఒక సబ్ కోర్టు మొత్తం నాలుగు కోర్టుల పరిధిలో గతంలో 15 మండలాలు ఉండేవని, కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం ప్రస్తుతం వాటి సంఖ్య ఆరుకు తగ్గడంతో న్యాయవాదులకు వృత్తి పరమైన అన్యాయం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హుజూరాబాద్‌లో జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు అవసరమైన అన్ని హంగులతో కూడిన భవన సముదాయం సైతం అందుబాటులో ఉందని వెల్లడించారు.

పేద విద్యార్థినికి చేయూత

విద్యార్థినికి నగదు అందజేస్తున్న విద్య ఫౌండేషన్ సభ్యులు

చొప్పదండి, జూన్ 16: మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని మ్యాకల ప్రవళికకు విద్య ఫౌండేషన్ సభ్యులు హాస్టల్ ఫీజు చెల్లించి చేయూతనందించారు. ఈ సందర్భంగా విద్య ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి వివరాలు వెల్లడించారు. తల్లిదండ్రులు ఇద్దరూ మృతిచెందినప్పటికీ ప్రవళిక పట్టుదల చదివి బీ-ఫార్మసీలో ఫ్రీ సీటు సాధించి మొదటి సంవత్సరం పూర్తి చేసిందని చెప్పారు. హాస్టల్ ఫీజు చెల్లించలేని ఆమె పరిస్థితిని తెలుసుకొని గతేడాది రూ.35,502 అందజేయగా, ప్రస్తుతం రెండో సంవత్సరం కోసం రూ.36,155 సమకూర్చామని తెలిపారు. కార్యక్రమం ఫౌండేషన్ సభ్యులు పైడా మహేశ్, కటుకం నారాయణ, తాటిపెల్లి శివ, మహేశుని మల్లేశం, సామల వెంకటేశ్, వల్లాల జగన్, దాసరి మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకంతో శుద్ధి

నగునూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పాలాభిషేకంతో శుద్ధి చేస్తున్న అంబేద్కర్ సంఘ నాయకుడు

కరీంనగర్‌రూరల్, జూన్ 16 : నగునూర్ గ్రామ పంచాయతీ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అపవిత్రం చేశాడని అంబేద్కర్ సంఘ నాయకులు విగ్రహాన్ని పాలాభిషేకంతో శుద్ధి చేశారు. సదరు వ్యక్తిని చావడికి వద్దకు పిలిపించి క్షమాపణ చెప్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

'వింధ్యావాలీ'లో ఫాదర్స్ డే వేడుకలు

వేడుకల్లో ప్లకార్డులతో చిన్నారులు

కొత్తపల్లి, జూన్ 16: నగరంలోని మెహర్‌నగర్‌లో గల వింధ్యావాలీ పాఠశాలలో ఆదివారం ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. ప్రైమరీ పాఠశాల చిన్నారులకు నిర్వహించిన ఈ వేడుకలను పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనురాగానికి ప్రతిరూపం నాన్న అని, పిల్లల్లోని లోపాలను సరిచేస్తూ, వారి భవిష్యత్తుకు పునాదులు వేస్తూ, గమ్యం చూపే గొప్పగుణం ఆయన సొంతమని కొనియాడారు. అనంతరం ప్రీప్రైమరీ చిన్నారులు తమ తండ్రులతో దిగిన ఫొటోలతో సందడి చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం నూతన అధ్యక్షుడిగా వేనెంక రవి

నూతన కమిటీ సభ్యులు

కమాన్‌చౌరస్తా, జూన్ 16: అల్గునూర్ శాలివాహన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వేనెంక రవి, ఉపాధ్యక్షుడిగా సర్దార్ రవి, ప్రధాన కార్యదర్శిగా వేనెంక సంపత్, కోశాధికారిగా నరేశ్, సహాయ కార్యదర్శిగా వేనెంక లక్ష్మీరాజం, గౌరవాధ్యక్షుడిగా విజ్జగిరి రవి ఎన్నికయ్యారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన కార్యవర్గం

సైదాపూర్, జూన్ 16: దుద్దెనపల్లి కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన కమిటీ ఆదివారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా కుతాటి వెంకటయ్య, పాల కవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, రూట్ సూపర్‌వైజర్ ప్రకాశ్, సంస్థ కార్యదర్శి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్, సహాయకుడు సోమారపు సమ్మయ్య అభినందించారు.

బీఆర్ఎస్ నాయకురాలికి పరామర్శ

సైదాపూర